అవినీతిపై అక్షర సమరం
# మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 264 | సోమవారం 14 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-







# రేషన్ కార్డు అంటే పేదవారి ఆత్మగౌరవం.. గుర్తింపు



- నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు
- పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదు
- పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వ పెద్దలు చేయలేదు
- బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదు.. బెల్ట్ షాపులు తెరిచారు



అంకుశం ప్రత్యేక ప్రతినిధి నల్గొండ


బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వ పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రూ.34.20 కోట్ల విలువైన పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వలేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేదవారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు.



## విభేదాలు.. వివాదాలుగా మారకూడదు

- భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ సూచన
- దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది
- బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి

# నేడు న్యూఢిల్లీకి సీఎం చంద్రబాబు



- న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ !
- కేంద్ర మంత్రులతో సమావేశం కానున్న చంద్రబాబు నాయుడు
- తర్వాత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నర్సింహారావు జీవితంపై ప్రసంగించనున్న సీఎం చంద్రబాబు నాయుడు

అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. మంగళవారం ఉదయం సీఎం చంద్రబాబు నాయుడు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12.00 గంటలకు ఆయన న్యూఢిల్లీకి చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి అమిత్ షా, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవి, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి నారా - మిగతా3లో



## విశాఖపట్నం పోర్ట్ వరల్డ్ టాప్ 20

- కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్
- ఈ రోజు జరిగిన కాంక్లేవ్ మంచి ఫలితాలు ఇస్తుందని భావిస్తున్నాం
- మారిటైమ్.. ట్రేడ్స్ పై ఫలప్రదమైన చర్చ జరిగింది
- భవిష్యత్తులో క్రూయిజ్ రంగం కీలకంగా పనిచేస్తుంది
- విశాఖ పోర్టు ప్రపంచంలో టాప్ 20 లో ఉంది
- విశాఖపట్నం పోర్టు పరిధిలో 320 కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన చేశాం.'

3



## నేరాల రాజధానిగా బిహార్

- నిరుద్యోగ యువత హత్యలు చేస్తూ గూండాలుగా మారుతుంటే.. సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం తన కుర్చీని కాపాడుకునేందుకే తాపత్రయపడుతున్నారు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



## పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి

- కొనుగోలు కేంద్రాలను పెంచాలని మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఒక 1 కేజీ నుంచి 20 క్వింటాల పొగాకు ఉన్న రైతుల వద్ద అర్జెంట్ గా కొనుగోలు చేయండి..పెద్ద రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని సూచన
- వీలైనన్ని గోడౌన్స్ ను పెంచండి...అవసరమైతే ప్రైవేట్ గోడౌన్స్ అద్దెకు తీసుకోండి
- రైతులకు నష్టం వాటిల్లకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని సూచించిన మంత్రి అచ్చెన్న

## భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాముఖ్యతను పౌరులు అర్థం చేసుకోవాలి




సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

పౌరులు తమ వాక్ స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువలను అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలి

'తాము సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదు.. ప్రజలు తమంతట తామే బాధ్యత వహించాలి

సుప్రీంకోర్టు, రాష్ట్రం (ప్రభుత్వం) ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు



## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

- లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా
- హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్,

# మా ఓపికను చేతగానితనంగా తీసుకోవద్దు



- చంద్రబాబు పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం
- వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం
- తప్పుడు కేసుల్లో ప్రమేయం ఉన్న అధికారుల్ని సైతం విచారిస్తామని స్పష్టం

అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి

మా ఓపికను మీరు చేతగానితనంగా తీసుకోవద్దని కూటమి ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం. వాటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం.. తప్పుడు కేసుల్లో ప్రమేయం ఉన్న అధికారుల్ని సైతం విచారిస్తామని స్పష్టం చేశారు. సోమవారం వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్న రాక్షస పాలనపై సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. - మిగతా3లో

# నేడు న్యూఢిల్లీకి సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు వేర్వేరుగా సమావేశం కానున్నారు.
అలాగే నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వికే సారస్వత్, ఢిల్లీ మెట్రో ఎండీతో సైతం సీఎం చంద్రబాబు భేటీ అవనున్నారు. ఇక ప్రధాని సంగ్రహాలయలో మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నర్సింహారావు జీవితంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించనున్నారు. అలాగే భారత పరిశ్రమ సమాఖ్య–సీఐఐ స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు పాల్గొనున్నారు.

**న్యూఢిల్లీలో సీఎం చంద్రబాబు షెడ్యూల్ ఇలా..**

జులై 15వ తేదీ మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల మధ్య కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో ఆయన నివాసంలో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు.
మధ్యాహ్నం 2. 30 గంటలకు సీఎం చంద్రబాబుతో ఆయన అధికారిక నివాసంలో నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ సమావేశం కానున్నారు.
మధ్యాహ్నం 3.00 గంటలకు సీఎం చంద్రబాబును ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ఢిల్లీ మెట్రో ఎండీ కలవనున్నారు.
సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ప్రధాని సంగ్రహాలయను సీఎం చంద్రబాబు సందర్శించనున్నారు. అనంతరం మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు సంస్మరణ సభలో 'పీవీ జీవితం, వారసత్వం'పై ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు.
సాయంత్రం 7.00 గంటలకు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు.
బుధవరం అంటే.. జులై 16వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం భేటీ కానున్నారు. అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆయన సమావేశం కానున్నారు.
రాత్రి 7 గంటలకు సీఐఐ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.
రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా పలు అంశాలపై కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించనున్నారు.
స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారంపై టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో చేపట్టాల్సిన ప్రాజక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల ఆదాయ పెంపుదల తదితర అంశాలతో పాటు.. దేశంలో అధిక వృద్ధి రేటు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ అధ్యయనం చేసిన విషయం విదితమే. సీఐఐ నిర్వహిస్తున్న కార్యక్రమంలో సీఎం చంద్రబాబుకు ఈ టాస్క్‌ఫోర్స్ నివేదికను అందజేయనుంది.
అనంతరం... రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సీఐఐ పోషించాల్సిన కీలక పాత్రపై సీఎం చంద్రబాబు ప్రసంగించనున్నారు.
గురువారం అంటే.. జులై 17వ తేదీ ఉదయం 9 గంటలకు సీఎం చంద్రబాబు నాయుడు విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారు.
తెలుగు రాష్ట్రాల సీఎంలు సమావేశం..!
మరోవైపు.. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు న్యూఢిల్లీలో భేటీ అయ్యే అవకాశమున్నట్లు తెలుస్తుంది. కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో వీరిద్దరు భేటీ అయ్యే అవకాశమున్నట్లు సమాచారం. పోలవరం – బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణలో పలు రాజకీయ పార్టీల నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రం నుంచి వచ్చిన అభ్యంతరాలపై ఏపీ ఇప్పటికే సమాధానం ఇచ్చింది. అయితే దీనిపై చర్చలే ముఖ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు సైతం ఇదే అంశాన్ని ప్రస్తావించారు. దీంతో ఈ అంశంపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో వీరిద్దరు సమావేశమయ్యే అవకాశముందని తెలుస్తుంది. ఇక సీఎం చంద్రబాబు రెండు రోజుల న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ కానున్నారు. అలాగే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా బుధవారం న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఆయన సైతం అదే రోజు కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌లో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల మధ్య ప్రాజెక్టులు, నీటి కేటాయింపులతోపాటు పోలవరం – బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఈ సీఎంలు ప్రాథమిక చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. అయితే పోలవరం – బనకచర్లపై కేంద్రం లేవనెత్తిన అంశాలపై సీఎం చంద్రబాబు ఇప్పటికే సమగ్ర నోట్స్ తయారు చేసినట్లు సమాచారం. అలాగే ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ తెరపైకి తీసుకు వచ్చిన అంశాలను కూడా ఈ సందర్భంగా చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్.. తెలుగు రాష్ట్రాల సీఎంలకు ఒకే సారి అపాయింట్‌మెంట్ ఇచ్చారా? లేకుంటే వేర్వేరుగా ఇచ్చారా ? అనే అంశంపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో వీరి భేటీపై కొంత సందిగ్ధత నెలకొంది.

# పొగాకు కొనుగోళ్లలో వేగం పెంచండి



**గుంటూరు** : మార్క్ ఫెడ్ ద్వారా చేపట్టిన పొగాకు కొనుగోళ్ల వేగాన్ని మరింత పెంచే దిశగా అధికారులు చర్యలు చేపట్టాల ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సోమవారం గుంటూరు రూరల్ ప్రాంతంలోని ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పొగాకు సాగుచేసే ప్రాంతాలైన ప్రకాశం, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్ లు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పర్చూరు ఎమ్మెల్యే ఎలూరి సాంబశివరావు, వ్యవసాయ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులతో పొగాకు కొనుగోళ్లపై మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 2024–25 సంవత్సరంలో నల్లబర్లీ పొగాకు 80 మిలియన్ కిలోల ఉత్పత్తి జరిగిందన్నారు. 22 పొగాకు కంపెనీలు 36.00 మిలియన్ కిలోల పంటను కొనుగోలు చేసాయని అన్నారు. ఈ నెల 21 నుండి సన్న, చిన్నరైతులను దృష్టిలో పెట్టుకొని కొనుగోలు యాప్ లో నమోదు కాబడని పొగాకు రైతులందరికి లబ్ధి చేకూరేలా మార్క్ ఫెడ్ అధికారులు, సిబ్బంది కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. ప్రతి రైతు దగ్గర కేజీ పొగాకు కూడా మిగలడానికి వీల్లేదని, జూలై నెలలో కనిష్టంగా 1 కేజీ నుంచి గరిష్ఠంగా 20 క్వింటాల పొగాకు వరకు ఉన్న రైతుల వద్ద అర్జెంట్ గా పొగాకును కొనుగోలు చేయాలని అధికారులను సూచించారు. చిన్న రైతులకు తోడ్పాటును ఇవ్వటంతో పాటు పెద్ద రైతుల వద్ద కూడా త్వరిగతగిన పొగాకు కొనుగోళ్లు పూర్తిచేయాలని ఆదేశించారు. అవసరమైన మేర కొనుగోళ్ల కేంద్రాలను పెంచాలని, గోడౌన్స్ సరిపోకపోతే ప్రైవేట్ గోడౌన్స్ ను అద్దెకు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద నుండి గోడౌన్స్ కు పొగాకును తరలించేందుకు రవాణా ఖర్చుల వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని కలెక్టర్లు మంత్రి దృష్టికి తీసుకురాగ వెంటనే మంత్రి స్పందిస్తూ కేంద్రాల నుండి గోడౌన్స్ వరకు అయ్యే రవాణా ఖర్చు వలన రైతులు ఇబ్బందులకు గురి అవ్వకూడదని, ఆ ఖర్చును కూడా మార్క్ ఫెడ్ భరిస్తుందని కలెక్టర్లకు హామీ ఇచ్చారు. కొనుగోలు యాప్ లో నమోదైన రైతుల వద్దనే కాకుండా నమోదు కానీ రైతుల వద్ద కూడా పొగాకును కొనాలని అధికారులకు తెలిపారు. రేపటి నుండి రైతులకు సమాచారం చేరవేసే పనిలో అధికారులు ఉండాలని, ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళు జరగాలని, వచ్చే సోమవారం నుండి నూతన ప్రణాళిక ప్రకారం కొనుగోళ్లు యధావిధిగా జరగాలని మంత్రి అచ్చెన్న తెలిపారు. రానున్న సీజన్ లో రైతులు పొగాకుకు ప్రత్యామ్నా యంగా వేరే పంటలను వేయాలని అందుకు వ్యవసాయ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రైతులకు అందుబాటులోకి ఎరువులు**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 1276 ఆర్ ఎస్ కే , (రైతు సేవా కేంద్రం) పీఏసీఎస్ లలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఎరువులు వాడకం ఎక్కువ ఉన్న ప్రాంతాలను గుర్తించి మరిన్ని ఆర్ ఎస్ కే ల ద్వారా ఎరువులను రైతులకు అందచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పటిష్ఠ చర్యలు చేప్డట్టాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బీ. రాజశేఖర్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ డీల్లీరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, మార్కెటింగ్ డైరెక్టర్ సునీత, వ్యవసాయ, మార్క్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు.

# రెండో భూ సేకరణకు బ్రేక్..?



**అమరావతి** : అమరావతి రెండో విడత భూ సేకరణ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గిందా? సీఎం చంద్రబాబు పునరాలోచనలో పడ్డారా? తాత్కాలికంగా వాయిదా వేయడానికి సిద్ధపడ్డారా? క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నారా? అమరావతి రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జూన్ 25న జరిగిన క్యాబినెట్ సమావేశంలో అమరావతి భూ సేకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గత కొద్దిరోజులుగా అమరావతి ప్రాంతంలో అదనపు భూముల సేకరణకు సంబంధించి ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే గతం మాదిరిగా అమరావతి రైతుల నుంచి అనుకున్న స్థాయిలో ఆసక్తి మాత్రం కనిపించలేదు. దీంతో తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చింది. డిప్యూటీ సీఎం పవన్ తో పాటు మంత్రుల అభిప్రాయం మేరకు చంద్రబాబు ఈ విషయంలో వెనక్కి తగ్గినట్లు ప్రచారం సాగుతోంది.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతికి కొత్త కళ వచ్చింది. ముందుగా జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి యధా స్థానానికి వచ్చింది. అదే సమయంలో గత ఏడాదిగా నిధుల సమీకరణ పై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వ హామీతో ప్రపంచ బ్యాంకు తోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంక్ నుంచి 15 వేల కోట్ల రూపాయల రుణం అందింది. ఇతర మార్గాల్లో సైతం నిధుల సమీకరణ పూర్తయింది. దీంతో టెండర్లు ఖరారు అయ్యాయి. మరో రెండు నెలల్లో వేలాదిమంది ఇంజనీర్ల పర్యవేక్షణలో అహోరాత్రులు పనులు చేయించి అమరావతి నిర్మాణ పనులను కొలిక్కి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది.అయితే అంతర్జాతీయ నగరాల సరసన అమరావతిని చేర్చాలని చంద్రబాబు సర్కార్ గట్టి సంకల్పంతో ఉంది. అందుకే అదనంగా మరో 35 వేల ఎకరాల భూమిని సేకరించాలని భావించింది. అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు మరికొన్ని నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రణాళిక వేసుకుంది. ఓ పదివేల ఎకరాల భూమిని ప్రభుత్వం తన వద్ద ఉంచుకోవాలని చూసింది. అయితే ఇది మంచి ఆలోచన అయినా.. అమరావతి రైతుల్లో అనేక రకాల అనుమానాలు ప్రారంభం అయ్యాయి. గత ఐదేళ్ల వైసిపి విధ్వంసాన్ని గుర్తించుకొని.. లేనిపోని ఇబ్బందులు ఎందుకన్నది అమరావతి రైతుల అభిప్రాయం. చంద్రబాబు సమర్థతపై వారికి నమ్మకం ఉన్నా.. ఒకవేళ భవిష్యత్తులో అధికారం మారితే పరిస్థితి ఏంటన్న అనుమా నం మాత్రం వారిని వెంటాడుతోంది. అందుకే వారంతా ఈ అదనపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నారు. తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఇదే విషయాన్ని ప్రస్తావించారు కొందరు మంత్రులు. అదనపు భూసేకరణకు అమరావతి రైతులు వ్యతిరేకిస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం స్పందించారు. అదనపు భూసేకరణ పేరుతో లేనిపోని ఇబ్బందులు ఎందుకని అన్నారు. అమరావతి రాజధాని భూ సేకరణకు సంబంధించి మంత్రులు ఇష్టారాజ్యంగా ప్రకటనలు చేయడాన్ని కూడా ప్రస్తావించారు. ఇప్పటివరకు అమరావతి రాజధానిని వ్యతిరేకించిన వైసీపీ వర్గాలకు ఇది అవకాశం ఇచ్చినట్టు అవుతుందని కూడా చెప్పుకొచ్చారు. దీంతో చంద్రబాబు ఆలోచనలో పడ్డారు. టిడిపి కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా జనసేన అధినేత పవన్ మాట్లాడిన సందర్భం కూడా ఇది తొలిసారి. దీనిపై చంద్రబాబు స్పందించారు. క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుచేసి అమరావతి రైతుల నుంచి అభిప్రాయాలు తీసుకుందామని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరావతిలో అదనపు భూసేకరణకు సంబంధించి ప్రక్రియ నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

## మా ఓపికను చేతగానితనంగా తీసుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

'రాజ్యాంగాన్ని, చట్టాలను చంద్రబాబు ప్రభుత్వం చాలా దారుణంగా దుర్వినియోగం చేస్తోంది. దీన్ని నియంతృత్వం అనాలా..? ఏమనాలి.?. అన్ని వ్యవస్థలను చంద్రబాబు దారుణంగా వినియోగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బ తీశారు. టీడీపీ చెప్పినట్టు వినకపోతే వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా తప్పుడు కేసులు కోసం వాడుతున్నారు. వైఎస్సార్‌సీపీ సమావేశానికి వెళ్తున్నందుకు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికపై దాడి చేశారు. టీడీపీ వాళ్ళు గుడివాడలో దారి కాసి గొడవలు చేశారు. పోలీసులు ఉండగానే గంటన్నర సేపు గుండాలు మహిళ జెడ్పి చైర్మన్‌పై దాడికి దిగారు. పోలీసులు రక్షణలో వాళ్ళు దాడులు చేశారు.కారుని పోలీసులు తాళ్ళు కట్టి తీసుకెళ్లాలని యత్నించారు. పోలీసులు దాడి చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. టీడీపీ నాయకులు జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారికపై దాడి చేస్తుంటే ఆపే ప్రయత్నం చేయలేదు. దాడులు జరపకుండా నిలువరించలేదు. తాము అధికారంలో ఉన్నామని,మా గురించి ఎవరు గొంతెత్తి మాట్లాడకూడదనిదాడులు చేస్తున్నారు.
పోలీసులు ఎందుకు ఇంత దారుణంగా వ్యవహరిస్తున్నారు. ఈరోజు తప్పించుకోవచ్చు కానీ అందరూ చట్టం ముందు నిలబడాల్సి ఉంటుంది. దాడి చేసి తిరిగి ఉప్పాల రాముపై అక్రమ కేసు పెట్టారు. మాదాల సునీత అనే మహిళతో ఫిర్యాదు చేయించారు. ఆమె ఫ్లెక్సీలు చించారు. గాయం అయితే కారుతో గుద్దినట్టు కేసు పెట్టారు. ఉప్పాల రాము వెనకాల సీట్లు కూర్చొని ఉంటే ఆయన గుద్దించినట్టు కేసు పెట్టారు.
ఎలాగైనా కేసులు పెడతాం అన్నట్టు ఇష్టానుసారం కేసులు పెట్టేస్తున్నారు. హైకోర్టు అన్ని కోర్టులకు మెకానికల్‌గా రిమాండుకు పంపొద్దు అని ఆదేశాలు ఇచ్చింది. న్యాయస్థానాలపై భయం లేకుండా ఇలాంటి కేసులు పెడుతున్నారు. వైఎస్ జగన్ బంగారు పాళ్యం పర్యటనకు వేలాది మంది రైతులు వచ్చారు. దానికి ఎల్లో మీడియా ఫోటోగ్రాఫర్ వస్తే దాడి చేశారని కేసు పెట్టారు.
ఎఫ్ఐఆర్‌ని మార్చి మరి తప్పుడు కేసు పెట్టారు.నెల్లూరులో ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై టీడీపీ వాళ్ళు దాడి చేశారు. పోలీసులు ఉండగానే ప్రసన్న కుమార్ ఇంటిపై దాడి చేశారు.వాళ్ళ ముందే వస్తువులను కాల్చారు. వారం రోజులైనా ఎవరిపైనా కేసు పెట్టలేదు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.
తాడిపత్రిలో పెద్దారెడ్డిని హైకోర్టు చెప్పినా నియోజకవర్గంలోకి రానివ్వలేదు. పొదిలి, బంగారు పాళ్యం అన్ని చోట్లా తప్పుడు కేసులు పెట్టారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు అన్నింటినీ మళ్ళీ ఓపెన్ చేస్తాం. తప్పుడు కేసుల్లో ఉన్న అధికారుల పైన కూడా విచారిస్తాం. మా ఓపికను చేతకాని తనంగా తీసుకోవద్దని సూచించారు.

## విశాఖపట్నం పోర్ట్ వరల్డ్ టాప్ 20




విశాఖపట్నం : విశాఖపట్నం పోర్ట్ ప్రపంచంలోని 20 అద్భుత నౌకాశ్రయాలలో ఒకటని కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్ చెప్పారు. ఇవాళ విశాఖ వచ్చిన ఆయన 320 కోట్ల రూపాయలతో చేసిన పోర్ట్ ఆధునీకరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కేంద్ర మంత్రి బిమ్స్ టెక్ పేరుతో మ్యారి టైం కాంక్లేవ్ నిర్వహించారు. ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన నిపుణులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సదస్సులో అంతర్జాతీయ వాటర్ వేస్, మారిటైమ్ ట్రేడ్ కి సంబంధించి అర్థవంతమైన చర్చ జరిగింది. ఈ సందర్భంలో మారి టైం ట్రాన్స్ పోర్ట్ అగ్రిమెంట్ జరిగింది. ఈ కాంక్లేవ్ కు ఆరు దేశాల నుండి 26 మంది సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి 'ఈ రోజు జరిగిన కాంక్లేవ్ మంచి ఫలితాలు ఇస్తుందని భావిస్తున్నాం. మారిటైమ్.. ట్రేడ్స్ పై ఫలప్రదమైన చర్చ జరిగింది. భవిష్యత్తులో క్రూయిజ్ రంగం కీలకంగా పనిచేస్తుంది. విశాఖ పోర్టు ప్రపంచంలో టాప్ 20 లో ఉంది. విశాఖపట్నం పోర్టు పరిధిలో 320 కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ఈరోజు శంకుస్థాపన చేశాం.' అని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నౌకాయాన శాఖ సహాయ మంత్రి ఠాకూర్, ఎంపీ భరత్, ఎమ్మెల్యే వంశీకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

## ఆచి తూచిగా అడుగులు వేసినా!

-మొదటిపేజీ తరువాయి

షరతులు లేకుండా పొత్తును ప్రకటించి కేవలం 21 నియోజకవర్గాల్లోనే పోటీ చేస్తామని ప్రకటించారు. అప్పుడు కూడా ఆయన విమర్శలు ఎదుర్కొన్నారు. 21 స్థానాలను తీసుకోవడమేంటని, జనసేన కారణంగానే కూటమి ఏర్పడిందని, అందువల్ల ఎక్కువ స్థానాలను తీసుకోవాలని పవన్ కల్యాణ్ పై పలువురు కామెంట్స్ చేసినా ఆయన పట్టించుకోలేదు. ఎమ్మెల్యేలు తక్కువగా ఉంటే వారిపై నిఘా పెట్టడంతో పాటు వారి పనితీరును ఎప్పటికప్పుడు గమనించవచ్చని, ఎక్కువ సంఖ్య అయ్యే కొద్దీ సమాచారం తెప్పించుకోవడం కూడా కష్టంగా మారుతుందని, టీడీపీ, వైసీపీలకు పోటీగా జనసేన కూడా తయారవ్వడం మినహా మరొకటి ఉండదని పవన్ కల్యాణ్ చంద్రబాబుపై పెద్దగా ఒత్తిడి తేకుండానే తనకు ఇచ్చిన సీట్లతోనే సరిపుచ్చుకుని వాటన్నింటిలో అభ్యర్థులను గెలిపించుకున్నారు– ఇక ఎమ్మెల్యేల సంగతి అలా ఉంచితే పార్టీ ఇన్ ఛార్జుల విషయంలోనూ చాలా ఆచితూచి వ్యవహరించేవారు. అలాంటిది శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి కోటా వినుత విషయంలో తప్పుడు సమాచారం అందించారని కొందరు నేతలపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. వినుత హత్య కేసులో ఇరుక్కుని పార్టీ పరువును దిగజార్చారని, వైసీపీకి విమర్శించడానికి అవకాశాలు కల్పించినట్లయిందని కూడా పవన్ కల్యాణ్ నేతలపై మండి పడినట్లు తెలిసింది. ఇటువంటి వారికి పదవులు ఇచ్చి తప్పు చేశామని కూడా పవన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. అందుకే పవన్ కల్యాణ్ ఇకపై పదవులు ఇచ్చే సమయంలోనూ ట్రాక్ రికార్డు చూసి మరీ ఇచ్చేందుకు మరింతగా అధ్యయనం చేయాలని నేతలకు సూచించినట్లు తెలిసింది.

## ఓటమిపై చర్చలెప్పుడు...

**ఒంగోలు :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ జిల్లాల పర్యటనలకు కొద్దిరోజులు విరామం ఇచ్చి నేతలతో సమావేశం అవ్వాలని కోరుతున్నారు. నేతలతో సమావేశమై ముందు గత ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను పూర్తి స్థాయి విశ్లేషించడానికి సమయం వెచ్చించాలని నేతలు సయితం కోరుతున్నారు. గత ఐదేళ్ల పాటు పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, తీసుకున్న నిర్ణయాలు వంటి వాటిపై గ్రౌండ్ లెవెల్ లో ఏం జరుగుతుందన్న దానిపై నేతల నుంచి విడివిడిగా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని కోరుతున్నారు. సమావేశాల్లో తాను చెప్పడమే కాకుండా, తాను చెప్పింది విని నేతలు వెళ్లే పనికి స్వస్తి చెప్పి వారికి మైకు ఇచ్చి మాట్లాడించగలిగితే చాలా వరకూ సమస్యలు పరిష్కారమవుతాయని సూచిస్తున్నారు పర్యటనలను సక్సెస్ అవుతున్నాయంటే? జగన్ జిల్లాల పర్యటనలు సక్సెస్ అవుతున్నాయంటే అందుకు నేతలు, కార్యకర్తలు కారణం. ఎందుకంటే ఆంక్షలు పెట్టినా నేతలు, కార్యకర్తలు భయపడకుండా రోడ్డుపైకి వస్తున్నారంటున్నారు. అంత ఉత్సాహంతో పనిచేస్తున్న కార్యకర్తలు, నేతలు ఈసారి ఎన్నికలలో ఇచ్చే హామీలతో పాటు అధికారంలోకి వస్తే ఏం చేయాలన్న దానిపై జగన్ నుంచి క్లారిటీ వస్తే మరింత పార్టీకి హైప్ వస్తుందని చెబుతున్నారు. వాలంటీర్ల వ్యవస్థను జగన్ తీసుకు వచ్చి తప్పు చేశానని ఇంత వరకూ ఆయన అనలేదు. పైగా వాలంటీర్లను తొలగించడం అన్యాయమంటూ జగన్ అధికార టీడీపీ పై విమర్శలు చేస్తుండటంతో మళ్లీ అధికారంలోకి వస్తే వాలంటీర్ల వ్యవస్థను తిరిగి తెస్తారా? అన్న అనుమానం కార్యకర్తల్లో ఉంది.

# గాలి వాటంలో గెలిచి గాలి మాటలు మాట్లాడుతున్నావు




- జీఓ చూపించమంటే ఎందుకు అంత మంట
- మావెంట రండి అభిరుద్ధి చూపిస్తాం
- ఎమ్మెల్యే దగ్గుపాటి పై మేయర్ మహమ్మద్ వసీం

**అంకుశం ప్రతినిధి అనంతపురం జూలై 14:** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గాలి వాటంలో గెలిచి గాలి మాటలు మాట్లాడుతున్నారని మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు,బీసీ సెల్ అర్బన్ నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మన్న,కార్పొరేటర్లు, నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో అపద్దాలు,మోసపూరిత హామి లతో అధికారంలోకి వచ్చిన కూటమి నేతలు యేడాది పాలనలో ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా, ఒక్క అభిరుద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. అయినా ప్రజలను మభ్యపెట్టేందుకు సుపరిపాలన అంటూ ప్రజల వద్దకు వెళ్తున్నారని విమర్శించారు.అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గతంలో రెండు రోజులు మాత్రమే స్థానికంగా వుండేవారని సుపరిపాలన కార్యక్రమం కోసం ఇప్పుడు 10 రోజులుగా ఉంటున్నారని ఎద్దేవా చేశారు.సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎప్పటిలాగే చెప్పిన అపద్దాలనే చెపుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. నగరంలో రూ.118 కోట్లతో అభిరుద్ధి చేశాను అని చెపుతున్నారని,ఇందులో రూ.31 కోట్లు జనరల్ ఫండ్స్ పనులు,ఎన్ క్యాప్ నిధులు రూ.15 కోట్లు,రూ.12 కోట్లుతో డంప్ యార్డ్ అభిరుద్ధి పనులు చేసినట్లు అపద్దాలు చెపుతున్నారని ఆరోపించారు.అదే విధంగా రుద్రంపేట రోడ్ నేనే చేశాను,నారాయణ పురం బ్రిడ్జి నేనే నిర్మించా,పంగల్ రోడ్ నుండి బళ్లారి బైపాస్ వరకు ఫోర్ లైన్ రోడ్ టీడీపీ హయాంలోనే మంజూరు అయ్యింది అంటూ గాలి మాటలు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.నారాయణపురం బ్రిడ్జి నిర్మాణానికి 15.11.2023న,రుద్రంపేట రోడ్ నిర్మాణానికి 27 07 2021 జీఓ లు విడుదల అయ్యాయని గుర్తించాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగర అభిరుద్ధికి సంభందించి విడుదలైన జీఓ ఒక్కటి ఉంటే చూపించమంటే ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని,పెద్దలను గౌరవించి నిజాలు మాట్లాటడం ఇప్పటికైనా నేర్చుకోవాలని సూచించారు.వైసీపీ హయాంలో నగరంలో 211 అభిరుద్ధి పనులు మంజూరు చేసి టెండర్లు పిలిస్తే కుట్రరద్దు చేశారు అధికారంలోకి రాగానే ఆ పనులు రద్దు చేశారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో అనంత వెంకటరామిరెడ్డి కృషితో నగరంలో జరిగిన అభిరుద్ధి యేడాది కూటమి పాలనలి జరిగిన అభిరుద్ధి ఏమిటో ప్రజలు గమనించాలని, నేడు కూటమి నేతల ఒత్తిళ్లతో కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. అదే విధంగా ఐదేళ్ల లో నగరంలో ప్రశాంతంగా ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాడులు దౌర్జన్యాలు భూకబ్జాలు అధికం కావడమే కాకుండా స్వంత పార్టీ నేతపై హత్యాయత్నం,రూమ్ ఇవ్వలేదని లాడ్జ్ పై దాడి,బార్ పై దాడి వంటి ఘటనలలో ముఖ్య నాయకుడిపైనే ఆరోపణలు వచ్చాయని,వైసీపీ అధికార ప్రతినిధి చింతకుంట మధుపై దాడి,జెడ్పి చైర్మన్, మేయర్ ఛాంబర్ లలో దౌర్జన్యంగా ప్రవేశించిన తీరు కూటమి నేతల దౌర్జన్యాలకు నిదర్శనమని విమర్శించారు.ఇలాంటి వాటికి మేము బయపడమని ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నిస్తూనే ఉంటామని,దైర్యంగా ప్రజలలోకి వెళ్తామని స్పష్టం చేశారు. ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ కూటమి పాలనలో దళితులపై దాడులు అధికమయ్యాయని, దళితుల అసైన్డ్ భూములు రిజిస్టర్ కాకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు.. కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, రహంతుల్లా,కమల్ భూషణ్,శ్రీనివాసులు, సంపంగి రామాంజినేయులు, ఇషాక్,కో అప్షన్ సభ్యులు శంషుద్దీన్, నాయకులు రామచంద్ర, దాదు, రియాజ్, కుళ్లయిస్వామి, మహబూబ్ బాషా ,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## జి.దొంతమూరులో డ్రైయిన్ పూడికతీత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గ్రామస్థుల సమస్యకు వెంటనే పరిష్కారం




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ 14:** రంగంపేట మండలం జి.దొంతమూరు గ్రామంలో వినాయకుడి గుడి దగ్గర నుండి ముత్యాలమ్మ గుడి వరకు డ్రైయిన్ పూర్తిగా పూడికకు గురై, రేపు వర్ష కాలంలో నీరు రోడ్డుపై నిల్వ ఉండి యిబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో గ్రామస్థులు ఈ సమస్యను యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి దృష్టికి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి గ్రామస్థులు తీసుకురావడం జరిగింది. గతవైసీపీ ప్రభుత్వం హయాంలో వైస్సార్సీపీ నాయకుడు ఈ డ్రైయిన్ ను పూర్తిగా ఆక్రమి%శీ%చడంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈవేళ డ్రైయిన్ పూడికతీత పనులు చేపట్టడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది..నిన్నటి రోజు నుండి ఈ డ్రైయిన్ పూడికతీత పనులు చేపట్టడం జరిగింది. ఈ రోజు డ్రైయిన్ పూడికతీత పనులను పరిశీలించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో జి. దొంతమూరు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన సదస్సు నిర్వహించిన అనపర్తి, బిక్కవోలు ఎస్సైలు




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 14:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అనపర్తిఎసై శ్రీను నాయక్, బిక్కవోలు ఎసై వాసంశెట్టి రవిచంద్ర కుమార్ అన్నారు. అనపర్తి కెనాల్ రోడ్డులోగల వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అనపర్తి ఎస్సై శ్రీను నాయక్, బిక్కవోలు బ్రిడ్జి సెంటర్ వద్ద ఎస్ఐ రవిచంద్ర కుమార్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడటం వలన ఏదైనా ప్రమాదం సంభవిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా యువతకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని వాహనదారులకు వివరించారు. నిజానికి హెల్మెట్ మీతో పాటు మీ కుటుంబానికే రక్షణ అని తెలుసుకోవాలి. అంతేకాకుండా జనావాసాలు మద్యస్పీడ్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, మద్యం తాగి వాహనాలు నడపడం వంటి వాటిపై కేసులు తప్పవని ఎస్ఐలు శ్రీను నాయక్, రవిచంద్ర కుమార్ హెచ్చరించారు.

## కామ్రేడ్ వి కె పార్వతమ్మ మృతి వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు

నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు.



**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 14:** స్వాతంత్ర్య సమర యోధులు వి కె ఆదినారాయణ రెడ్డి గారి సతీమణి వి కె పార్వతమ్మ గారు నిన్నటి రోజున మరణించారు. ఈరోజు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఓబులు వికె పార్వతమ్మ భౌతిక కాయం పై పూలమాలవేసి నివాళు లర్పించారు.ఆయన మాట్లాడుతూ పార్వతమ్మ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసారు. మహిళా ఉద్యమ పోరాటాల్లో పనిచేసారు. అనేక మంది కమ్యూనిస్టు కార్యకర్తలకు అండగా ఉన్నారు. భర్తకు తోడుగా ఉంటూ కార్యకర్తలను, నాయకులను కమ్యూనిస్టు ఉద్యమం లో పాల్గొనేటట్లు ప్రోత్సహించేవారు. వంద సంవత్సరాలకు పైగా జీవించి కమ్యూనిస్టు విలువల కోసం పని చేసారు.కామ్రేడ్ వి కె పార్వతమ్మ మృతి వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వి.సావిత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామిరెడ్డి, ఐద్వా జిల్లా నాయకురాలు చంద్రిక పాల్గొన్నారు.

## రామచంద్రపురం మండలం హసనాబాద్ గ్రామంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి ఇంచార్జ్ పిల్లి



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 14:** రామచంద్రపురం నియోజకవర్గం మండలం అధ్యక్షులు పోలీనాటి వరప్రసాద్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజలకు వాస్తవాలను తెలియజేసి, మోసపూరిత హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేయటం జరిగింది. తరువాత ఈ కార్యక్రమం గ్రామ స్థాయిలో కూడా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమన్ని విజయవంతం చేసినందుకు పేరు పేరున నాయకులు కు కార్యకర్తలు కు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమనికి రామచంద్రపురం నియోజకవర్గం ఇంచార్జ్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్ రామచంద్రపురం నియోజకవర్గం పరిశీలకులు శ్రీ కుడుపూడి శ్రీనివాస్ రావు,మండలం అధ్యక్షులు అంబటి భవాని,మాజీ ఏపీఐడీసీ డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్,జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి,మాజీ ఎంపీపీ కట్టా సూర్య నారాయణ,మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## కేంద్ర ఆయుష్ మంత్రిని కలిసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ



**అంకుశం ప్రతినిధి న్యూఢిల్లీ జులై 14:-** కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ ని శ్రీమతి సవితమ్మ మర్యాదపూర్వకంగా ఢిల్లీ లో కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్ లోని విద్యార్థుల ఆరోగ్య అభివృద్ధి కోసం ప్రతిపాదించిన ప్రాజెక్ట్ ఆరోగ్య బాల ఆయుర్ ఆంధ్ర ఇనిషియేటివ్ పై వినతి పత్రాన్ని కేంద్రమంత్రికి మంత్రి సవితమ్మ సమర్పించారు. ఈ ప్రాజెక్టు కింద పోషకాహార లోపాలతో బాధపడుతున్న జిల్లాల్లోని బీసీ హాస్టల్లో విద్యార్థులకు ముఖ్యంగా కిషోర్ వయస్సు ,బాలికలకు అశ్వగంధ శతావరి, బ్రహ్మి,తులసి శంకు పుష్పి, వంటి ఆయుర్వేదిక మూలికలతో తయారైన హెర్బల్ న్యూట్రిషన్ సప్లిమెంటును అందించనున్నారు. ఇది FSSAI ప్రమాణాలకు అనుకూలంగా ఉండి భోజన ప్రణాళికలతో సమన్వయం చేస్తూ ఆరోగ్యపరంగా శాస్త్రీయంగా రూపొందించబడినదని తెలిపారు .ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య లక్ష్యాలు విద్యార్థులు పోషకహార లోపాల నివారణ రోగనిరోధక శక్తి పెంపు మానసిక అభివృద్ధి ఏకాగ్రత మెరుగుదల ఆయుర్వేదం ఆధారిత ఆరోగ్య సంస్కృతి ప్రోత్సహిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆయుర్ ఆంధ్ర దృష్టికి అనుగుణంగా రాష్ట్రంలోని బీసీ విద్యార్థులకునూతన ఆయుర్వేదం ఆధారిత పోషకఆహారాలను అందించేందుకు ఈ ప్రాజెక్టు కీలమైన అడుగని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ వినతిని కేంద్రమంత్రి గౌరవంగా స్వీకరించి అన్ని విధాలుగా పరిగనిమిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి సవితమ్మ తెలిపారు..

## ఒంటిమిట్టలో పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు

### టిటిడి ఈవో జె. శ్యామలరావు



**అంకుశం న్యూస్ తిరుపతి జూలై 14:** ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాద వితరణకు చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని కార్యానిర్వాహణాధికారి ఛాంబర్ లో జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి సోమవారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శ్యామల రావు మాట్లాడుతూ, ఒంటిమిట్టలో ఏప్రిల్ 11వ తేదీన జరిగిన శ్రీకోదండరామ స్వామి కల్యాణోత్సవంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తిరుమల తరహాలో ఒంటిమిట్టలో భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయాలని ఆదేశించిన నేపథ్యంలో ఒంటిమిట్టలో భక్తులకు పూర్తి స్థాయిలో అన్నప్రసాదాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఈవో ఆదేశించారు . ఆలయం వద్ద ప్రస్తుతం తాత్కాలికంగా జర్మన్ షెడ్స్ ఏర్పాటు చేసి ఆగస్టు మాసం నుండి అన్నప్రసాదాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు ఇంజనీరింగ్, అన్నప్రసాదాల విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అన్నప్రసాదాల వితరణకు అవసరమైన మౌళిక సదుపాయాలు, వంట సామాగ్రి, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ, ఎస్.ఈలు జగదీశ్వర్ రెడ్డి, మనోహరం, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామి ఆరాధన మహోత్సవాలకు దారపనేని సౌజన్యంతో వడ్లమూడి 1,01, 116 రూపాయలు విరాళం



**కనిగిరి జూలై 14 అంకుశం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలంలో ప్రసిద్ధి చెందిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో జరుగుతున్న ఈ నెల 17 న గురువారం జరుగుతున్న ఆరాధన కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సౌజన్యంతో %వీ/రా% వడ్లమూడి నాగేశ్వరరావు, అండ్ సన్స్ వడ్లమూడి నాగేంద్రబాబు, లక్ష్మీ శిరీష దంపతుల విద్యుత్ అలంకరణ , వడ్లమూడి నాగార్జున ఆర్థిక సహాయంతో పుష్పాలంకరణకు ఆరాధన మహోత్సవంలో విచ్చేయుచున్న భక్తులకు 1,01116 రూపాయలతో స్వామివారికి ప్రత్యేక అలంకరణ ,అంతేకాకుండా ఆలయంలో సొంత నిధులతో గర్భగుడిలో పుష్పాలంకరణ అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహరాజు దేవస్థాన చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ , కొమ్మినేని వెంకటరావు,కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కు, వడ్లమూడి నాగేంద్రరావు కు, రెడ్డి గారి కొత్తపల్లె మాజీ సర్పంచ్ చావా సుబ్బయ్యకు ఘనంగా స్వామివారి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.

# బాబు మోసాలు జనం కు వివరించండి







● బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ" మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం...

**అంకుశం న్యూస్ ధర్మవరం జులై 14:** కూటమి ఏడాది పాలనలో చంద్రబాబు చేసిన మోసాలను జనంకు వివరించాలని చంద్రబాబు పాలనలో దౌర్జన్యాలు హత్యకాండలు భూకబ్జాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని అందరమూ ఐకమత్యంగా దౌర్జన్యాలను ఎదుర్కొందామని ఎవరికి ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారుసోమవారం ధర్మవరం లో వై ఎస్ ఆర్ సిపీ సమావేశం జరిగింది.ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి & హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి , శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారెంటీ చంద్రబాబు మేనిఫెస్టో రీసైక్లింగ్ కార్యక్రమాన్ని ఈరోజు ధర్మవరం పట్టణం గాంధీనగర్ లోని శ్రీ మారుతీ రాఘవేంద్ర కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ కేతిరెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ రెడ్డి గారు, రాష్ట్ర అధికార ప్రతినిధి %ఉ%హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రెడ్డప్పగారి రమేష్ కుమార్ రెడ్డి గారు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్ గారు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 13 నెలలు పూర్తికావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీల నెరవేర్చకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేస్తున్నాడు ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా చంద్రబాబు మోసాలను ప్రతి ఒక్క గడపకి వెళ్లేలా చంద్రబాబు ప్రజలకు ఎంత బాకీ ఉన్నాడు వారి స్వయంగా తెలుసుకునేలా చంద్రబాబు మేనిఫెస్టో రీసైక్లింగ్ విధానాన్ని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో వివరించారు... ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు భారీగా పాల్గొన్నారు...

# అసంఘటిత కార్మికులకు, ఉద్యోగులకు అండగా కాంగ్రెస్ కేకేసి - యం.యం.డి.ఇమామ్, రాష్ట్ర కార్యదర్శి

**అంకుశం న్యూస్ అనంతపురం జులై 14:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్ళి ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, కేకేసి రాష్ట్ర అధ్యక్షులకు శాలువా, పుష్పగుచ్ఛంతో ఘన సత్కారం. విజయవాడలోనీ ఆంధ్రరత్న భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన అసంఘటిత కార్మికులు మరియు ఉద్యోగుల (కేకేసి) రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధులు షేక్ మస్తాన్ వలి, షేక్ సైదా, విజయవాడ నగర అధ్యక్షులు నరహరి శెట్టి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ కేకేసి విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కార్మికుల, కర్షకుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తుంది అని తెలిపారు. గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాల కార్మికులకు, కర్షకులకు, శ్రామికులకు అండగా నిలుస్తూ గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మేలును ప్రతి ఒక్కరికి కేకేసి ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా గ్రామస్థాయి నుండి గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉన్న అన్ని కమిటీలను వీలయినంత త్వరగా పూర్తి చేయాలన్నారు. కష్టపడే వారికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఎమ్మెల్యే, యం.పి.లుగా మంచి అవకాశాలను అందిస్తుంది బాగా పని చేయాలన్నారు. కేకేసి రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేకేసి అనగా కార్మికులకు, కర్షకులకు, శ్రామికులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కార్మికులకు పనికి తగ్గ వేతనాన్ని ఇచ్చేలా ఉద్యమిస్తూ అసంఘటిత కార్మికులకు, ఉద్యోగులకు భరోసా నింపే దిశగా పోరాటం చేయాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలను త్వరగతిన పూర్తిచేయాలని నాయకులకు తెలిపారు.




కేకేసి రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి. ఇమామ్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాన మంత్రి గా రాహుల్ గాంధీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా షర్మిలమ్మ ను గెలిపించుకునే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి తిరిగి కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చే దిశగా కృషి సైనికుల్లా పనిచేద్దామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న వేల ఫ్యాక్టరీలలో కార్మికులు, కర్షకులు, శ్రామికులు ఎదుర్కొంటున్నటువంటి ఎన్నో సమస్యలను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్లారు. అదే విధంగా కార్మికుల సమస్యల పై పోరాటం చేసే దశలో కాంగ్రెస్ పార్టీ నుండి లీగల్ గా సహకారం అందించాలని కోరారు. ఫ్యాక్టరీలలో, షాపింగ్ మాల్స్ లలో, షాపులలో, కంపెనీలలో, కార్యాలయాలలో పలు రంగాలలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు, కర్షకులకు, శ్రామికులకు కలిసి కేకేసి విభాగంపై అవగాహన కల్పిస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కుతూ కార్మికుల కష్టానికి సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా కార్పొరేట్ శక్తుల తొత్తులుగా మారాయి అన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు నల్ల బిల్లులను రద్దు చేసే దిశగా ఉద్యమిస్తామన్నారు. తన పై నమ్మకంతో కేకేసి రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించిన పెద్దలందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో తన ప్రసంగంతో ఆకట్టుకున్న యం.యం.డి.ఇమామ్ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నుండి ప్రత్యేక అభినందనలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కేకేసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అన్ని జిల్లాల చైర్మన్లు, నియోజక వర్గ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు

# ఏపీలో అనంతపురం నియోజకవర్గాన్ని నెంబర్-1 గా నిలుపుతాను

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 14:** రానున్న నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో అనంతపురం నగరాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 26వ డివిజన్ హమాలీ కాలనీలో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లారు. అలాగే ప్రజల సమస్యలను కూడా తెలుసుకున్నారు. హమాలీ కాలనీలో గత పదేళ్ల నుంచి రోడ్డు వేయలేదని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారని.. అప్పటినుంచి ఈ కాలనీ వైపు ఎవరూ చూడడం లేదన్నారు. కచ్చితంగా రోడ్డు సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ఐదేళ్లలో నగరంలో చిన్న డ్రైనేజీ కానీ, రోడ్డు వేసిన పాపాను పోలేదన్నారు. నగరాన్ని పూర్తిగా అధ్వానంగా మార్చేసారన్నారు. ఏడాది కాలంలో 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. జగన్ రెడ్డి ఐదేళ్లలో వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏడాది కాలంలోనే దీనిని గాడిలో పెట్టారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు రాని పరిస్థితుల్లో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. ఇప్పటికే 9.50 లక్షల కోట్లు పెట్టుబడులు, 8.50 లక్షలు ఉద్యోగాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. కనీసం జగన్మోహన్ రెడ్డి ప్రజల్లోకి వెళ్లాలన్నా పరదాలు కట్టుకొని వెళ్లేవారని విమర్శలు చేశారు. ఏపీని దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ప్రతి ఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూర్ ఉండాలన్న లక్ష్యంతోనే ఆయన ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ నాయకులు తమ్మినేని వేణుగోపాల్, కేశవ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జిరాయితీ గౌస్ మొద్దీన్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, కడియాల కొండన్న, పరమేశ్వర్, శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ, యాదవ సాధికార సమితి రాష్ట్ర నాయకుడు నారాయణస్వామి యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, సరళ, బిసి సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పారదర్శకంగా పరిష్కరించాలి.

: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,





**అంకుశం న్యూస్ అనంతపురం, జులై 14 :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నుండి ప్రజల ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి పారదర్శకంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై విధులను సమర్పించారు. పలు శాఖలకు చెందిన సమస్యలపై 800 దాకా అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ మలోలా, స్పెషలిటీ కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్ ,తిప్పే నాయక్, ఎఫ్ఎస్ఓ రామకృష్ణారెడ్డి, జె.డి. వ్యవసాయ శాఖ ఉమా మహేశ్వరమ్మ, వివిధ శాఖల జియా అధికారులు అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అర్జీదారుడు ఇచ్చిన అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధ్యతగా ప్రతి ఒక్క అధికారి నాణ్యతతో పారదర్శకంగా వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో అర్జీదారుడు ఎదుర్కొంటున్న సమస్యపై దృష్టిని సారించి పరిష్కార మార్గం చూపాలన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లా శాఖల నుండి డివిజన్ స్థాయి అధికారులు కూడా డివిజన్ పిజిఆర్ఎస్ కార్యక్రమాలకు హాజరుకావాలని ఆదేశించారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఇతర మండల అధికారులు ఎట్టి పరిస్థితుల్లో గైర్హాజరు కాకుండా గ్రీవెన్స్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదు వేగవంతంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళ్లకుండా చర్యలు తీసుకొని ఇప్పటివరకు ఇంకా ఏవైనా పెండింగ్లో ఉన్న అర్జీలను తొలతగతిన పూర్తి చేసి అర్జీ దారులకు సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపాలని అధికారులను ఆదేశించారు. .

# ఆలమూరులో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజల నుంచి ఘన స్వాగతం, పథకాలపై మంచి స్పందన

ప్రజా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సునీత

సుపరిపాలన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని శ్రేణులకు ఆదేశం





**అంకుశం న్యూస్ అనంతపురం జూలై 14:** సుపరిపాలన అంటే ఏంటో తొలి ఏడాదిలోనే చూపించామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. బాణాసంచా కాలుస్తూ, పూల వర్షంతో గ్రామంలోకి స్వాగతం పలికారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఎవరికైనా పథకాలు అందాయా లేదా అని ఆరా తీశారు. అన్ని చోట్ల ప్రజలు తమకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్లు అందుతున్నాయన్నారు. అయితే గ్రామంలో కొందరు భూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వీటిని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీల్లో 90శాతంకి పైగా నెరవేర్చామని.. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తారన్నారు. గత ఐదేళ్లలో రాప్తాడు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం మౌళిక వసతుల కల్పన కూడా లేదన్నారు. తొలి ఏడాదిలోనే రోడ్లు, డ్రైనేజీలు రికార్డు స్థాయిలో నిర్మించామన్నారు. ఇంకా కొన్ని చోట్ల ప్రతిపాదనలు ఉన్నాయని.. వాటిని కూడా త్వరలోనే చేపడుతామన్నారు. రాష్ట్రంలో వైసీపీ చేసిన వినాశనం నుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారన్నారు. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని.. అలాగే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలు, కూలీల ఆకలి తీరుస్తున్నారన్నారు. మరోవైపు ఆలమూరు పంచాయతీలో నిన్నటి వరకు సాంకేతిక కారణాలతో సుపరిపాలన కార్యక్రమం అనుకున్నంత ముందుకు సాగలేదన్నారు. ఇప్పుడు ఆ సమస్య పరిష్కారమైందని.. దీనిపై కేఎస్ఎస్ లు, బూత్ ఇన్ ఛార్జిలు, యూనిట్, క్లస్టర్ ఇన్ ఛార్జిలు పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. నాలుగు రోజుల్లో వందశాతం పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ బూత్ లలో 60నుంచి 90శాతం పూర్తి చేశారన్నారు. ఇలాగే నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. పార్టీ ఇచ్చిన లక్షాన్ని మరో వారం రోజుల్లో చేరుకోవాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు...